www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
07 అక్టోబర్ 2023

# విశాల భారతి
GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక

## అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ గా బొమ్మరాసీపేట

- 7 ఎకరాల్లో భారీ షెడ్లు ఏర్పాటు
- ప్రభుత్వ ఖజానాకు 24 లక్షల గండి కొట్టిన సర్పంచ్ భర్త



3



యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల
## నిరాహార దీక్ష, భగ్నం

తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445 మంది కాంట్రాక్ట్ అధ్యాపకుల్ని రెగ్యులరైజ్ చేయాలని శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల బస్ స్టాండ్ ఆవరణలో కాంట్రాక్టు అధ్యాపకులు ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్నారు.

2



## ఓయూ లింక్ రోడ్డుకు భూమిపూజ

ఓయూ ఎన్ సి సి జంక్షన్ నుండి అడిక్మెట్ ఫ్లైఓవర్ పార్లర్ ఉస్మానియా కాంపౌండ్ వాల్ లింక్ రోడ్డుకు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, ఓయూ వీసీ ప్రో.రవీందర్ తో కలిసి మరియు బి ఆర్ ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు.

2




## ఫార్మారంగంలో సాంకేతికతకు పెద్దపీట

ఫార్మాస్యూటికల్ రంగం ఇటీవలి సంవత్సరాలలో గణనీయమైన మార్పులను చవిచూసిందని, దాని భవిష్యత్తును రూపొందించడంలో నూతన సాంకేతికలు కీలక పాత్ర పోషించనున్నట్టు పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు.

6



# ఇబ్రహీంపట్నం కాంగ్రెస్‌లోకి తమ్ముడి ఎంట్రీ?

## అన్నదమ్ముల మధ్య సీట్ వార్

- ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిగ్ ట్విస్ట్
- రంగారెడ్డికి నో ఛాన్స్! రేసులో తమ్ముడు రాంరెడ్డి

### హాట్‌టాపిక్‌గా ఇబ్రహీంపట్నం

గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి టికెట్ రాకపోవడంతో ఏనుగు గుర్తుపై పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయారు మల్‌రెడ్డి రంగారెడ్డి. అయినా తనది ఓటమే కాదని కిషన్‌రెడ్డి మేనేజ్ చేయించి గెలిచారని ఇప్పటికీ మల్‌రెడ్డి రంగారెడ్డి తన అక్కసు వెళ్లగక్కుతూనే ఉంటారు. కాగా... ఓటమి అనంతరం తిరిగి కాంగ్రెస్‌లో చురుగ్గానే ఉన్నారు రంగారెడ్డి. ఎలాగైనా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేను అనిపించుకోవాలన్న తాపత్రయం ఆయనలో ప్రస్ఫుటంగా కన్పిస్తోంది. గత నాలుగైదేళ్లుగా ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్‌కు పెద్ద దిక్కుగా ఉంటూ... తానే ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించుకుంటూ పనిచేసుకుంటున్నారు. ఇదే సమయంలో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్‌లో రంగారెడ్డి వ్యతిరేకవర్గం కూడా తయారైంది. మర్రి నిరంజన్‌రెడ్డి, దండెం రాంరెడ్డి, శేఖర్ మామ, కొత్తకుర్మ మంగమ్మ,శివకుమార్ వంటి నేతలు ఆయన వ్యతిరేక వర్గంగా ముద్రపడ్డారు. వీరంతా ఇబ్రహీంపట్నం అసెంబ్లీ సీటుపై కర్చీఫ్ వేసి కూర్చున్నారు. ఇబ్రహీంపట్నం టికెట్ తమకే ఇవ్వాలని పీసీసీ వద్ద ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి దరఖాస్తూ చేసుకున్నారు.

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కొన్నిరోజుల్లోనే నోటిఫికేషన్ రానుంది. అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలందరూ ఎలక్షన్ మూడ్‌లోకి వెళ్లిపోయారు. బీఆర్ఎస్ ఆల్రెడీ అభ్యర్థులను ప్రకటించి రేసులో దూసుకెళ్తోంది. కేటీఆర్, హరీశ్‌రావు నియోజకవర్గాలను కలియతిరుగుతూ క్యాంపెయిన్ స్టార్ట్ చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ కాస్త వెనుకబడిందనే చెప్పొచ్చు. అభ్యర్థుల ప్రకటన ఈరోజు, రేపు అంటూ ఊదరగొట్టడమే తప్ప లిస్ట్ ప్రకటించకపోవడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో కాసింత ఆందోళన నెలకొన్న మాట వాస్తవం. రంగారెడ్డి జిల్లాలో ఒకప్పుడు తిరుగులేని శక్తిగా ఉన్న కాంగ్రెస్ ఇప్పుడు ఉనికి కోసం పాకులాడుతోంది. ఈ తరుణంలో కొంచెం ముందుగా అభ్యర్థులను ప్రకటించి జనాల్లోకి పార్టీని, అభ్యర్థిని తీసుకెళ్లాల్సిన సమయంలో అభ్యర్థుల ప్రకటన చేయకపోవడంతో శ్రేణుల్లో స్తబ్దత, అయోమయం నెలకొంది. ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, ఎల్బీనగర్ సీట్లపై మల్లగుల్లాలు మొదలయ్యాయి. ఒక్కో నియోజకవర్గంలో ఐదారుగురు అభ్యర్థులు సీటు ఆశిస్తుండటంతో ఎవరికి ఇవ్వాలో తెలియక అధిష్ఠానం సతమతమవుతోంది.

**తాజాగా రేసులో మల్‌రెడ్డి రాంరెడ్డి**

ఇంతకాలం ఎల్బీనగర్ కాంగ్రెస్‌కు పెద్ద దిక్కుగా ఉన్న మల్‌రెడ్డి రాంరెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి మకాం మార్చే సూచనలు కన్పిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఎల్బీనగర్‌పై ఏకంగా పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, సీనియర్ నేత మధుయాష్కీగౌడ్ వంటి నేతలు కన్నేయడంతో అక్కడ నుంచి వెళ్లిపోక తప్పదనే నిర్ణయానికి రాంరెడ్డి వచ్చినట్లు గుసగుసలు వినబడుతున్నాయి. మరోవైపు రాంరెడ్డిని మొదటినుంచీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ..మిగతా |2| లో



2

## కేసీఆర్ అల్పాహారం పథకం.. విద్యారంగంలో విప్లవం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

తెల్లాపూర్ జడ్పీహెచ్ఎస్ లాంఛనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

మున్సిపల్ పరిధిలో మూడు కోట్ల 90 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కేటీఆర్ జైలుకెళ్లడం ఖాయం

- ఐటి సంస్థల ఏర్పాటు పేరిట కుంభకోణాలకు తెరలేపిన మంత్రి.
- టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్

షాద్ నగర్,విశాలభారతి: తెలంగాణ రాష్ట్రంలో ఐటీ సంస్థల ఏర్పాటు, నిధుల సమీకరణ పేరుతో మంత్రి కేటీఆర్ భారీగా దోచుకున్నాడని దీని వెనుక చాలా పెద్ద కుంభకోణం ఉందని, షాద్ నగర్ నియోజక వర్గంలోని సిద్దాపూర్ వద్ద భారీ కుట్రకు మరో ప్రణాళిక రూపొందించారని టిపిసిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి ..మిగతా |3| లో

# ఇబ్రహీంపట్నం కాంగ్రెస్‌లోకి తమ్ముడి ఎంట్రీ?

**మొదటిపేజీ తరువాయి**

జక్కిడి ప్రభాకర్‌రెడ్డి అధిష్ఠానం వద్ద మంచి మార్కులతో ముందున్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రాంరెడ్డి మదిలో రెండు ఆప్షన్స్ మెదులుతున్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఒకటి ఎల్బీనగర్‌లోనే ఉండి ఏనుగు గుర్తుపై పోటీ చేయడం, రెండు ఇబ్రహీంపట్నం వచ్చి... అన్నను వెనక్కి నెట్టి టికెట్ దక్కించుకోవడం.




**రాంరెడ్డికి ఇబ్రహీంపట్నం నేతల సపోర్ట్**

మల్‌రెడ్డి రాంరెడ్డిని పలువురు ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ నేతలు సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ శ్రేణుల నుంచి ఫుల్ సపోర్ట్ లభిస్తున్నట్లు వినికిడి. మల్‌రెడ్డి రంగారెడ్డికి ఏజ్‌బార్ అవుతుండటం, యువ నాయకత్వంపై పట్టు లేకపోవడం ఆయనకు మైనస్‌గా పరిణమించింది. రంగారెడ్డి ఒకవేళ పోటీ చేసినా ఈసారి చివరిదని... మరోసారి పోటీచేసే అవకాశం లేదని కాంగ్రెస్ శ్రేణులు చెబుతున్న మాటే. అయితే రాంరెడ్డిని ఇక్కడ రంగంలోకి దింపితే కాంగ్రెస్ జవసత్వాలు రెట్టింపయ్యే అవకాశముందని వారి ఆశ. రాంరెడ్డికి పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి మంచి స్నేహితుడు కావడంతో ఆయనకు అధిష్ఠానం నుంచి కూడా కలిసివచ్చే అవకాశముంది. ఇక... రాంరెడ్డి భార్య తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్‌గా ఉండటం, మూడు మండలాల కాంగ్రెస్ జెడ్పీటీసీలు, ఎంపీపీలు, మరో రెండు మున్సిపాలిటీల చైర్ పర్సన్ల మద్దతూ ఆయనకే లభిస్తుండటం కలిసొచ్చే అంశం. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అన్న రంగారెడ్డికి మించి అనుచర, నాయక గణం రాంరెడ్డి సంపాదించుకోవడం వెనుక... ఎప్పటికైనా ఇబ్రహీంపట్నం సీటు తనదే అన్న ఆలోచన ఉండటమే అని చెబుతున్నారు విశ్లేషకులు.

**గెలుపు అవకాశాలు ఎలా?**

అన్నదమ్ముల ద్వయం మల్‌రెడ్డి రంగారెడ్డిరాంరెడ్డిలో ఎవరో ఒకరు పోటీ చేస్తే ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ గెలిచే అవకాశాలు ఎక్కువే ఉన్నాయని రాజకీయవర్గాల విశ్లేషణ. వీరు కాకుండా ఎవరికి టికెట్ ఇచ్చినా బలమైన క్యాడర్, మంచి నాయకత్వం ఉన్న మంచిరెడ్డికి గెలుపు నల్లేరుపై నడకే. మూడు మండలాలు, మూడు మున్సిపాలిటీలు చేతిలో ఉన్నా కాంగ్రెస్ భయంభయంగానే ఉండటం నేతల మధ్య సయోధ్య లేకపోవడమేనన్న టాక్ నడుస్తోంది. మర్రి నిరంజన్‌రెడ్డిని, కొత్తకుర్మ మంగమ్మశివకుమార్ వంటివారిని మచ్చిక చేసుకొని వెంట తిప్పుకుంటున్నా... ఓటు బ్యాంకును మళ్లించగలరా? అనే వాదనా ఉంది. ఇక ఆదిభట్ల, ఇబ్రహీంపట్నం ప్రాంతాల్లో ఎంతోకొంత ప్రభావితం చేయగల సీనియర్ నాయకులు శేఖర్ మామ కొంతకాలంగా అసంతృప్తితో కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. మరో నేత దండెం రాంరెడ్డి వాల్ రైటింగ్స్‌తో ఇబ్రహీంపట్నం ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు. ఆయనకు సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్క నుంచి అండదండలు మెండుగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఆయన అబ్దుల్లాపూర్‌మెట్‌లోని కొన్ని గ్రామాలను ప్రభావితం చేయలరేమో కానీ... నియోజకవర్గంలో ఆయన పేరు తెలిసింది కొందరికేనన్న వ్యాఖ్యలు వినబడుతున్నాయి.





# కేసిఆర్ అల్పాహారం పథకం.. విద్యారంగంలో విప్లవం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- తెల్లాపూర్ జడ్పీహెచ్‌ఎస్ లాంఛనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్
- మున్సిపల్ పరిధిలో మూడు కోట్ల 90 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**పటాన్ చెరు(రామచంద్రాపురం)విశాలభారతి**

తెలంగాణ ప్రభుత్వ విద్యారంగా వ్యవస్థలో సీఎం కేసీఆర్ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతున్నారని, బడికి వచ్చే విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు కెసిఆర్ అల్పాహారం పథకాన్ని ప్రారంభించి నవశకానికి నాంది పలికారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కేసీఆర్ అల్పాహారం పథకాన్ని శుక్రవారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే జిఎంఆర్ లాంచనంగా ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు స్వయంగా వడ్డించి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉదయాన్నే బడికి వచ్చే పిల్లలు ఆకలితో అలమటించకూడదన్న లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రతిరోజు బలవర్ధకమైన పోషకాలతో కూడిన అల్పాహారాన్ని అందిస్తూ వారి భవితకు బంగారు బాటలు వేస్తున్నారని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాల పరిధిలోని 158 పాఠశాలల్లో 25,861 మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా అల్పాహారం అందించనున్నట్లు తెలిపారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో మూడు కోట్ల 90 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, విద్యాశాఖ అధికారి జెమినీ కుమారి, సీనియర్ నాయకులు, విద్యార్థిని విద్యార్థులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కుర్వసంఘంకు నిధులు మంజూరు చేయాలని ఎంపీపీకి వినతి

**షాద్ నగర్ ,విశాలభారతి:** షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలపరిధిలోని బోధునంపల్లి గ్రామానికి కుర్వసంఘం భవన నిర్మాణానికి 20 లక్షల నిధులు మంజూరు చేయవలసిందిగా కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్ కు వినతిపత్రం అందజేసారు. ఎంపీపీ సానుకూలంగా స్పందించి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిప్పల శేఖర్,నీలపాండు,ఎదిరే మల్లయ్య,బి.కుమార్, సీనియర్ నాయకులు యెన్నం లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరాహార దీక్ష, భగ్నం

**మహిళ అధ్యాపకుల కన్నీరుమున్నీరు**

**సికింద్రాబాద్, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445 మంది కాంట్రాక్ట్ అధ్యాపకుల్ని రెగ్యులరైజ్ చేయాలని శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల బస్ స్టాండ్ ఆవరణలో కాంట్రాక్టు అధ్యాపకులు ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్నారు. తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్, అధ్యక్షుడు డా.రామేశ్వర్ లు మాట్లాడుతూ. గత 155 రోజుల నుంచి కూడా రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాలో వివిధ రకాల ఆందోళన పోరాటాలు చేస్తున్న గాని ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం మూలంగా గత్యంతరం లేని పరిస్థితుల్లో నేడు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ వర్కింగ్ చైర్మన్ డాక్టర్ ఎం రామేశ్వరరావు మాట్లాడుతూ. ఈ ఆమరణ నిరాహార దీక్షలో డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ మరియు డాక్టర్ ఎం రామేశ్వరరావు , ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు 1445 మందిని రెగ్యులర్ చేయాలన్నారు. సాయంత్రం ఓయూ పోలీసులు దీక్షలో కూర్చున్న వారిని అరెస్టు చేస్తున్న క్రమంలో మహిళ అధ్యాపకులు అడ్డుకున్నారు, అరెస్ట్ చేసే సమయంలో పలువురు మహిళ అధ్యాపకులు బోరునవిలపంచారు. వివిధ రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో అందరిని రెగ్యులర్ చేసి పీహెచ్డీ,నెట్ అర్హతలు ఉన్న మమ్మల్ని రెగ్యులరైజ్ ఎందుకు చేయడం లేదని పోలీసులను ప్రభుత్వాన్ని వేడుకున్నారు. పోలీసులు అరెస్ట్ చేసి ఓయూ పిఎస్ కు తరలించారు.ఈ కార్యక్రమంలో క్యాప్ రాష్ట్ర అధ్యక్షుడు డా.ధర్మతేజ, తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ కోచైర్మన్ డాక్టర్ జి వెంకటేశ్వర్లు, కన్వీనర్ రాజేష్ ఖన్నా, డాక్టర్ వి. వెంకటేష్, డా.మంజుల, డా.దశరథ, సాహితీ, వాణిశ్రీ,స్వప్న,రేఖా, వందన, సౌజన్య, భాగ్యలక్ష్మి, వాణి, 12 యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులు పాల్గొన్నారు.






# ఓయూ లింక్ రోడ్డుకు భూమిపూజ

**సికింద్రాబాద్, విశాలభారతి:** ఓయూ ఎన్ సి సి జంక్షన్ నుండి అడిక్మెట్ ఫ్లైఓవర్ పార్లర్ ఉస్మానియా కాంపౌండ్ వాల్ లింక్ రోడ్డుకు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, ఓయూ వీసీ ప్రో.రవీందర్ తో కలిసి మరియు బి ఆర్ ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. రూ.16.00 కోట్ల వ్యయం తో నిర్మించబడుతున్న లింక్ రోడ్డును మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కేటీఆర్ ప్రత్యేక చొరవతో ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులకు మరింత చేరువైయారని ఫ్లైఓవర్ 1.20 కిలోమీటర్ తో అందుబాటులోకి రానుందని శ్రీలత రెడ్డి పేర్కొన్నారు. ఈ రోడ్డు నిర్మాణంకు తోడ్పాటు ఇచ్చిన కేటీఆర్ కు ఓయూ వీసీ కృతజ్ఞతలు చెప్పారు. ఓయూలో రాష్ట్ర ప్రభుత్వ కృషి తో మౌలిక వసతులు కల్పనకు పెద్దపీటం వేస్తున్నట్టు ఓయు వీసీ చెప్పారు. జనవరి 26 వరకు ఈ రోడ్డు అందుబాటులో వస్తుందని వీసీ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓయు రిజిస్ట్రార్ ప్రో. పి.లక్ష్మీ నారాయణ, అధికారులు, జిహెచ్ఎంసి అధికారులు,ఓయూ బిల్డింగ్ డివిజన్ అధికారులు, బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కేటీఆర్ జైలుకెళ్లడం ఖాయం

- **ఐటి సంస్థల ఏర్పాటు పేరిట కుంభకోణాలకు తెరలేపిన మంత్రి.**
- **టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్.**

**షాద్ నగర్,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో ఐటీ సంస్థల ఏర్పాటు, నిధుల సమీకరణ పేరుతో మంత్రి కేటీఆర్ భారీగా దోచుకున్నాడని దీని వెనుక చాలా పెద్ద కుంభకోణం ఉందని, షాద్ నగర్ నియోజక వర్గంలోని సిద్ధాపూర్ వద్ద భారీ కుట్రకు మరో ప్రణాళిక రూపొందించారని టిపిసిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్ సంచల వ్యాఖ్యలు చేశారు. ఐటి శాఖ మంత్రి కె.తారకరామారావు షాద్ నగర్ పర్యటన సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై పలు తప్పుడు విమర్శలు చేశారని వీర్లపల్లి శంకర్ ఆరోపించారు. వాస్తవాలు ఏమిటో ప్రజలకు తెలియాలనే ఉద్దేశంతో మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు శంకర్ ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఐటి శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ ఐటీ సంస్థల ఏర్పాటు నిధుల సమీకరణ తదితర వ్యవహారాలలో భారీ కుంభకోణం చేశాడని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కేటీఆర్ జైలుకు తప్పకుండా వెళ్తారని అన్నారు. షాద్ నగర్ నియోజక వర్గంలోని కొత్తూరు మండలం సిద్ధాపూర్ ప్రాంతాల్లో 330 ఎకరాలకు పైగా ఐటి హబ్ పేరిట అసైన్డ్ పోలాలను లాక్కొని పేదల నోట్లో మట్టి కొడుతున్నారని, ఈ ప్రణాళిక వెనుక పెద్ద కుట్ర ఉందని వీర్లపల్లి శంకర్ ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఒకవైపు ఖజానా నింపుకోవడం మరోవైపు తమ కుటుంబ సభ్యుల జేబులు నింపుకోవడం తప్ప కెసిఆర్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. ఓ వైపు పేదల భూములు లాక్కొని దళిత గిరిజనులకు భూములు ఇవ్వలేదని అన్నారు. దళితులకు దళిత బంధు పేరిట దగా చేశారని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అర్హులకు ఇవ్వకుండా పార్టీ వర్గాలకే పంచారని పాత జాతీయ రహదారి నిర్మాణానికి హామీ ఇచ్చి మూడు కిలోమీటర్లు అలాగే వదిలేశారని, రైల్వే ఓవర్ బ్రిడ్జి చటాన్ పల్లి వద్ద నిర్మించకుండా అతిగతి లేకుండా చేశారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు ఒకటి కూడా నెరవేర్చకుండా ఏ మొహం పెట్టుకొని మంత్రులు నియోజకవర్గాల్లో తిరుగుతున్నారని అన్నారు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం ఒక భారీ మోసమని నేటికీ ఎన్నికల హామీగా మిగిలిపోయిందని అన్నారు. తాగు, సాగునీరు లేకుండా ప్రభుత్వం లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు విషయంలో మోసం చేసిందని అన్నారు. పెద్దదొర చిన్నదొర ఇద్దరి మాటలు పిట్టల దొరల మాటల్లా ఉన్నాయని వారి మాటలకు అడ్డు అదుపు ఏమీ లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై మంత్రి కేటీఆర్ ఆవాకులు చావాకులు పేలారని వాస్తవాలు ఏమిటో త్వరలో ప్రజలకు ఆయా గ్రామాల ప్రచారాల్లో వివరిస్తామని, కేటీఆర్ బతుకు జైలు పాలు కానుందని హెచ్చరించారు. షాద్ నగర్ అభివృద్ధి ఎక్కడికక్కడే ఉందని ప్రజలను నమ్మించడానికి మరోసారి కేటీఆర్ ఎన్నికల ప్రచారానికి వచ్చారని అన్నారు. వాస్తవాలు ఏమిటో ప్రజలకు వివరిస్తామని అతి త్వరలోనే ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ బండారం బయటపెడతామని అన్నారు. అదేవిధంగా వయస్సులో పెద్దవారైన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పై మంత్రి ఎర్రబెల్లి చేసుకొన్న అంశంపై కూడా వీర్లపల్లి శంకర్ స్పందించారు. వయస్సులో పెద్దవారైనా గౌరవించకుండా అలా కొట్టడం భావ్యం కాదని ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందని అన్నారు. తమకే అలా జరిగి ఉంటే మా అభిమానులు మంత్రి కాళ్ళు చేతులు అక్కడే విరిచేసే వారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, రఘు, చెంది తిరుపతిరెడ్డి, పురుషోత్తం రెడ్డి, ఆగిరి రవికుమార్ గుప్తా,మనపాటి ప్రదీప్ కుమార్, గంగమోని సత్తయ్య పాల్గొన్నారు.

## గడపగడపకు బిజెపి రవన్న ప్రజాయాత్ర




**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఏ గడప తట్టిన,ఏ అవ్వని అడిగినా గతంలో మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ చేసిన అభివృద్ధి,సేవే కనిపిస్తుందిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్ యాదవ్ ఉన్నారు.మనసు నిండా కాషాయ జెండా రంగు పునుముకొని ఒంటినిండా ప్రజా సేవ చెయ్యాలనే తపనతో బయలుదేరిన నన్ను ఆశీర్వదించగలని కోరారు. గడపగడపకు బిజెపి రవన్న ప్రజా యాత్ర శుక్రవారం చందానగర్ డివిజన్ తారా నగర్ మార్కెట్ ,చందానగర్ మెయిన్ రోడ్డు నుంచి బిజెపి పార్టీ సీనియర్ నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశ ప్రధాని తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన మాట ప్రకారంగా హామీలు నెరవేరుస్తూ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా చేపడుతునన్న అభివృద్ధి, సంక్షేమ,కార్యక్రమాలు తెలంగాణ ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. కొన్ని రోజుల్లోనే కెసిఆర్ ఇంటికి వెళ్లే సమయం ఆసన్నమైందన్నారు. అధ్యక్షులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరవేసి పేద ప్రజల ఆకాంక్షను తీరుస్తారని హామీ ఇచ్చారు.రాఘవేంద్రరావు, నవతారెడ్డి రామ్ రెడ్డి, నవతారెడ్డి, మల్లేష్ గౌడ్, శ్రీనివాస్,అర్జున్,రవి,అశోక్, బాబు,చారి,ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.


## అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ గా బొమ్మరాసీపేట









- **7 ఎకరాల్లో భారీ షెడ్లు ఏర్పాటు**
- **ప్రభుత్వ ఖజానాకు 24 లక్షల గండి కొట్టిన సర్పంచ్ భర్త**

**శామీర్ పేట్ ,విశాలభారతి:** మేడ్చల్ జిల్లా, శామీర్ పేట్ మండల పరిధిలోని బొమ్మరాసి పేట గ్రామ పంచాయతీ పేరు ఎత్తడానికి భయపెట్టే లా అక్రమ కట్టడాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయింది. దీని అంతటికి కారణం సర్పంచ్ భర్త ఆయనకు వత్తాసు పలికి సహకరించిన కార్యదర్శి. ఒక ప్రభుత్వ అధికారి ఐవుండి ప్రభుత్వం జీతం తీసుకుంటూ అది చాలదన్నట్లు తప్పుడు పనులకు సహకరిస్తున్న అధికారి కార్యదర్శి గతంలో అలియాబాద్ గ్రామ పంచాయతీ కార్యదర్శి విధులు నిర్వహిస్తూ దానితోపాటు బాబా కూడా బోమరాసిపేట్ గ్రామ పంచాయతీలు చూసుకునే తరుణంలో వచ్చిన సదవకాశాన్ని వదులుకోవడం ఇష్టం లేక తప్పుడు పనులు చేస్తూ అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తూ దొరికిన కాడికి దంచుకున్నాడు. సర్వే నంబర్ 351/పి, 352/పి లో గల 7ఎకరాలలో బారిఎత్తున రెండు షెడ్ల నిర్మాణం చేపడుతున్న తరుణంలో గ్రామపంచాయతీ తీర్మానంలో 28 లక్షలు పన్ను విధించడం జరిగింది. సర్పంచ్ భర్త మహేందర ్ కార్యదర్శి ఇద్దరు కలిసి 28 లక్షల పన్నుని కాస్త 4 లక్షల రూపాయలు గ్రామ పంచాయతీకి పన్ను రూపంలో చెల్లించి మిగతా 24 లక్షలు ప్రభుత్వానికి గండీకోట్టిన గనులు వీరిద్దరూ సర్పంచ్ భర్త అండదండలతో అలా ఇద్దరు కలిసి దొరికిన కాడికి దోచుకోవడం ప్రారంభించారు. షెడ్డు కు సంబంధించిన పర్మిషన్ కాపీలు గాని ఏ డాక్యుమెంట్ అడిగిన వారు చెప్పే సమాధానం చాలా విచిత్రంగా ఉంటుంది. ఇప్పటికైనా అధికారులు వీరిద్దరిని ఆ షెడ్డు సంబంధించిన అన్ని విషయాలు ఆరా తీస్తే మింగిన 24 లక్షల రూపాయలు తీసుకొచ్చి ప్రభుత్వానికి చెల్లించేలా ఉన్నతాధికారులు గ్రామ పంచాయతీకి సందర్శించి రికార్డ్ చూస్తే అర్థమవుతుందని వార్డ్ మెంబర్లు ఎంపీటీసీ తెలుపుతున్నారు.





## శిక్షణ పొందిన అధికారులు ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలి

**మేడ్చల్, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి శిక్షణ పొందిన అధికారులు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఎన్నికలు సక్రమంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని ఈ విషయంలో వారు శిక్షణ పొందిన సమయంలో తెలిపిన నియమ, నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ప్రత్యేక శిక్షణ పొందిన ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, FST, VST, VVT, SST మరియు MCC జట్ల టీమ్ హెడ్,5. అసిస్టెంట్ ఎక్స్అబ్జర్వర్లు, సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎన్నికలకు సంబంధించి శిక్షణలో అధికారులు నేర్చుకొన్న వివరాలను ప్రత్యేకంగా అడిగి తెలుసుకొన్నారు.ఈ విషయంలో శిక్షణ పొందిన వారు ఒకటికి పదిమార్లు ప్రచారం నుంచి మొదలుకొని ఎన్నికల కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్, కౌంటింగ్, ప్రచారం, ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చు తదిరత అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాల్సి ఉంటుందని దీనిపై శిక్షణలో అందచేసిన పుస్తకాలు, ఇతర మెటీరియల్ పూర్తిగా చదవాలన్నారు. జిల్లాలో ఎన్నికల సమయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాల్సిన అవసరం ఉందని ఈ విషయంలో ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పర్యటించి అవసరమైన సదుపాయాలు, సౌకర్యాలు కల్పించాలని అందుకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సమావేశంలో స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, శిక్షణ పొందిన ఎన్నికల అధికారులు, రిటర్నింగ్, అసిస్టెం రిటర్నింగ్ అధికారులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## చిట్కుల్ లో వడ్డే ఓబన్న వర్ధంతి వేడుకలు

**నివాళులర్పించిన నీలం మధు ముదిరాజ్**



**పటాన్ చెరువిశాలభారతి:** స్వతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న వర్ధంతి వేడుకలను చిట్కుల్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. చిట్కుల్ సర్పంచ్, ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని చెప్పారు. వడ్డే ఓబన్న లాంటి మహనీయుల ఆశయాలు అనుసరణీయమన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతామన్నారు.

ముదిరాజ్ జాతిని, బీసీ సంఘాలను దూరం పెట్టడం అన్యాయం అని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత స్వతంత్ర అభ్యర్థిగా పాదయాత్ర చేసి ప్రతీ గడపకు వెళ్తానని చెప్పారు. బీసీ సబ్బండ వర్గాల కోసం నిరంతరం పోరాడతానని నీలం మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వెంకటేశ్, మురళీ, రాజ్ కుమార్, ఈశ్వర్, దస్తగిరి, ఎల్లప్ప, రాజు, జగదీష్, కృష్ణ, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
04
శనివారం, 07 అక్టోబర్ 2023
హైదరాబాద్

# మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి దారెటు..?

- కేటీఆర్ సభకు డుమ్మాతో పార్టీ మారుతున్నారంటూ పుకార్లు షికార్లు.
- జెడ్పిటిసిలు విశాల శ్రావణ్ రెడ్డి, వెంకట్రాంరెడ్డిల గైర్హాజరు.
- కాంగ్రెస్ అధిష్టానం టచ్ లోకి వెళ్ళారంటూ జోరుగా ప్రచారం.



**షాద్ నగర్, విశాలభారతి:** రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ జాతీయ అధ్యక్షుడు కేసిఆర్ తమ అభ్యర్థులను ముందుగానే ప్రకటించాడు.దీంతో టికెట్ ఆశించి భంగపడ్డ నాయకులు వివిధ రూపాల్లో తమ అసంతృప్తిని వెళ్ళగక్కుతున్నారు.షాద్ నగర్ లో ప్రగతి నివేదిక పేరిట భారీ బహిరంగసభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంకు రాష్ట్ర ఐటీ పురపాలిక శాఖ మంత్రి కేటీఆర్ పర్యటించారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ బహిరంగసభ కోసం పెద్ద ఎత్తున జనసమీకరణ చేపట్టారు. కేటీఆర్ పై ఎన్నో ఆశలు పెట్టుకొని షాద్ నగర్ అసెంబ్లీ టికెట్ ఆశించిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కిటికెట్ దక్కలేదు. దీంతో గత కొన్నిరోజులుగా ఆయన సైలెంట్ గా ఉండిపోయారు. గురువారం ప్రతిష్టాత్మకంగా జరిగిన కేటీఆర్ సభకు ప్రతాప్ రెడ్డి డుమ్మా కొట్టారు.దీంతో చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పార్టీ మారుతున్నారంటూ నియోజకవర్గంలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు పార్టీలో టికెట్ తనకే వస్తుందని పెద్ద ఎత్తున ప్రచారం చేసిన ప్రతాప్ రెడ్డి టికెట్ తనకు వచ్చిన రాకపోయినా పార్టీకి విధేయుడుగా ఉంటానన్నారు.కానీ గత కొంతకాలంగా ఆయన మౌనం నియోజకవర్గ ప్రజల్లో పలు అనుమానాలు రేకెత్తిస్తుంది. ఇదిలా ఉంటే ఫరూక్ నగర్ జెడ్పిటిసి పి. వెంకట్రాంరెడ్డి, అదేవిధంగా కేశంపేట జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి సైతం కేటీఆర్ సభకు డుమ్మా కొట్టారు. వీరంతా ఎమ్మెల్యే టికెట్ ఆశించిన వారే కావడం గమనార్హం.ఇదంతా ఇలాఉంటే వీరంతా తాజాగా కాంగ్రెస్ అధిష్టానం టచ్ లోకి వెళ్ళారంటూ జోరుగా ప్రచారం జరుగుతుంది. త్వరలోనే నియోజకవర్గంలోని కొత్తూరు జె.పి దర్గాలో నిర్వహించే రేవంత్ బహిరంగసభలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారంటూ ప్రచారం జోరందుకుంది.చూడాలి మరి ఏమి జరుగుతుందో కాలమే సమాధానం చెప్పాలి.

# ఓయూ అంటే కేటీఆర్ కి భయం



## అరెస్టు లకి బాధ్యత వీసీదే

**సికింద్రాబాద్, విశాలభారతి:** కేటీఆర్ పర్యటన అడ్డుకుంటామని పిలుపు ఇస్తే హాస్టల్ లోకి వచ్చి అరెస్ట్ చేస్తారా తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు వలిగొండ నర్సింహా అన్నారు. ప్రతి రోజు ఏ విద్యార్థి సంఘం పిలుపు ఇచ్చిన పోలీసులు వచ్చి అరెస్ట్ చేస్తున్న అరెస్టలపైన మాట్లాడని వీసీ పరిపాలన అధికారులు ఎవరు కూడా మాట్లాడక పోవడం విద్యార్థిల పైన విద్య వ్యవస్థ పైన వాళ్లకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం పేర్కొన్నారు. అరెస్టులతో ఉద్యమలను ఆపలేరని,నరసింహ హెచ్చరించారు.

## పలువురు పరామర్శ

TSPJAC రాష్ట్ర అధ్యక్షులు వలిగొండ నరసింహ అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా పోలీస్ స్టేషన్ వెళ్లిన విద్యార్థి సంఘాల నేతలు ఓయూలో కేటీఆర్ రావటానికి వ్యతిరేకిస్తూ విద్యార్థుల నిరుద్యోగుల సమస్యల పైన కనీసం స్పందన కూడాలేని మంత్రి ఓయూ లోకి అడుగుపెట్టే అర్హత లేదని అన్నారు. అరెస్ట్ అక్రమం అని రాష్ట్ర చైర్మన్ ఇచ్చిన పిలుపు మేరకు విద్యార్థి సంఘాలు, జాక్ చైర్మన్లు, చైర్మన్ గద్దల అంజిబాబు, జై భీమ్ మీడియా అధినేత సీఈఓ బరిగల శివ ,BSF రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిగంటి వేణు గోపాల్, ఓయూ జేఏసి చైర్మన్ ఓరుగంటి కృష్ణ,NSUI ఓయూ ప్రెసిడెంట్ మెడ శ్రీను ఓయు బి ఎస్ ఎఫ్ అధ్యక్షులు పోమల అంబేద్కర్, DBCA స్టేట్ కోఆర్డినేటర్ జంగిలి దర్శన్,ఎస్ ఎస్ యు స్టేట్ ప్రెసిడెంట్ నవీన్, స్టేట్ జాయింట్ సెక్రెటరీ అజయ్, వినయ్, టీఎస్పీ జేఏసి ఐటీ సెల్ ఇంచార్జి రవితేజ తోపాటు వివిధ రాష్ట్ర విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.





# అల్వాల్ లో అక్రమ కట్టడాలను ఆపే నాధుడే లేడా?

- నోటీసులకే పరిమితమైన అధికారులు.
- అక్రమ కట్టడాలను ఎక్కడ కూల్చివేతలు లేదు.
- భారీ ఎత్తున ప్రభుత్వ ఖాజాన కు గండి కొడుతున్నది ప్రభుత్వ అధికారులే.?

**అల్వాల్ ,విశాలభారతి:** అల్వాల్ మున్సిపాలిటీ పరిధిలో ఒకటి రెండు కాదు వందల అక్రమ కట్టడాలకు నిలయంగా మారినా అల్వాల్ మున్సిపాలిటీ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఎక్స్ట్రా ఫ్లోర్, సెల్లార్, వితౌట్ పర్మిషన్, సెట్ బ్యాక్ లేకుండా ఎవ్వరి ఇష్టానికి వారు అక్రమ కట్టడాలు నిర్మిస్తూ పోతూనే ఉన్నారు. 8 అక్రమ కట్టడాలను ఎక్కువగా కొనసాగిస్తున్న ప్రదేశాలలో మచ్చ బొల్లారం, జొన్న బండ, అల్వాల్ హిల్స్, బి ఎన్ రావు నగర్, సుభాష్ నగర్, భూదేవి నగర్, ఈ ప్రాంతాలలో ఎక్కువ సంఖ్యలో అక్రమ కట్టడాలు భారీ షెడ్లు ఏర్పాట్లు చేస్తున్న. ఏ అధికారి కూడా చలించక పోవడం చూసి స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారు.

**నోటీసులకే పరిమితమైన అధికారులు.**

అక్రమ కట్టడాలను గుర్తించి కూడా ఎక్కడ ఎలాంటి కూల్చివేతలు చేయలేదు ప్రభుత్వ అధికారులు. విధులు నిర్వర్తిస్తూ ప్రభుత్వ వేతనం తీసుకుంటూ ప్రభుత్వానికి గండి కొడుతున్న అధికారుల పనితీరును చూసి ప్రజలందరూ నవ్వుకుంటున్నారు. అధికారులు ఇలాంటి అక్రమాలను ప్రోత్సహిస్తుంటే ఉన్నతాధికారులు ఇలా అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకొని మరొకసారి అక్రమ కట్టడాలను ప్రోత్సహించకూండ చూసుకోవాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఆధారపడి ఉందని స్థానిక ప్రజలందరూ అధికారులను పనితీరును చూసి తీవ్రంగా విమర్శిస్తున్నామని ఇలా అక్రమా కట్టడాలను చూసి వత్తాసు పలుకుతున్న అధికారులను చూసి చూడనట్టుగా వ్యవహరిస్తే రాబోయే కాలంలో అక్రమ కట్టడాల వల్ల పక్కనున్న వారికి గాని ఎంతో మంది ప్రాణాలకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్న అధికారులపై వెంటనే అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# రానున్న ఎన్నికల్లో హస్తానిదే హవా

- గడప గడపకు రఘునాథ్ లో ఆరు గ్యారంటీ పథకాల ప్రచారం
- ఎవరెన్ని కుట్రలు చేసినా బిఆర్ఎస్ పతనం ఖాయం
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** రానున్న ఎన్నికల్లో హస్తం పార్టీ విజయదుందుభి మోగిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రఘునాథ్ యాదవ్ అన్నారు.శుక్రవారం మియాపూర్ డివిజన్ పరిధిలోనీ హెచ్ఎంటి స్వర్ణపురి కాలనీ ,మక్త మహబూబ్ పేట్, పీఏ నగర్ కాలనీలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాల గురించి గడపగడపకు రఘున్న కార్యక్రమంలో గడపగడపకు తిరిగి ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ హవా వీస్తుందని కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు తెలంగాణ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఆకర్షితులవుతున్నారని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఇప్పటికే అన్ని సర్వేల్లో కాంగ్రెస్ కు అనుకూలంగా ఉన్నాయని, దాదాపు ఇప్పటికే మెజార్టీ శాతం స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని తేలిపోయిందన్నారు.ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొన్ని పార్టీల నాయకులు ఆచరణకు సాధ్యం కానీ హామీలు గుప్పిస్తున్నారన్నారు. వాళ్లతో జాగ్రత్త ఉండాలని అన్నారు. ఇందిరమ్మ హయాంలో జరిగిన అభివృద్ధి మాత్రమే గ్రామాల్లో కనిపిస్తుందని కేసీఆర్ ప్రభుత్వం చేసింది ఏమీలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలి

- రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కి పెరుగుతున్న ఆదరణ
- ఇంటింటి ప్రచారంలో జరిపేటి జైపాల్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రావాలంటే మళ్ళీ కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీతో గెలిపించి పట్టం కట్టాలని కాంగ్రెస్ పార్టీ టిపిసిసి కార్యదర్శి జరిపేటి జైపాల్ అన్నారు.శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను జరిపెట్టి జైపాల్ విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో తిరిగి ఇందిరమ్మ పాలనను గుర్తు చేస్తూ ప్రజలతో మమేకమవుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని ఆదరించి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కలుస్తూ అభ్యర్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
05
శనివారం, 07 అక్టోబర్ 2023
హైదరాబాద్

# తలసానికి పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పిన సోమ భరత్ కుమార్



**సికింద్రాబాద్,విశాలభారతి:** రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే క్వార్టర్స్ లో తలసానిని విజయ డైరీ చైర్మన్ సోమ భరత్ కుమార్ కలిసి శాల్వాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలకు హాజరైన విజయ డైరీ అధికారులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ ఉద్యోగులు సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు.

# ఉదయం ఆకలికి చెల్లుచీటీ

- మరో గొప్ప మానవీయ సంక్షేమ పథకం
- పోషకాహారం లోపాన్ని అధిగమించడంలో బెస్ట్ స్కీమ్ ఇది
- విద్యార్థులతో కలిసి బ్రేక్ పాస్ట్ చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ఇకపై ఉదయం ఆకలికి పేద విద్యార్థులకు చెల్లుచీటీ అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల ప్రభుత్వ పాఠశాలలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారి వెంకటయ్య,కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి, జగదీశ్వర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ సాయి బాబా,విద్యార్థుల కలిసి బ్రేక్ పాస్ట్ పథకాన్ని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద,మధ్య తరగతి విద్యార్థులకు ఉదయం పూట ఆకలి తీర్చే గొప్ప పథకం సీఎం బ్రేక్ పాస్ట్ అని,ఈ పథకంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ మానవీయ కోణంలో ఆలోచించి ఇంత గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయనకు విద్యార్థుల తరుపున, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల మంది విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 73 ప్రభుత్వ పాఠశాలలో 22 వేల విద్యార్థులకు ఈ పథకం వర్తిస్తుందని తెలియచేసారు. దేశంలో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందించే ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం విద్యా వ్యవస్థలో సమూల మార్పు తెస్తుందన్నారు. సీఎం కేసీఆర్ ఒక పథకం అమలు చేసే ముందు ప్రజా కోణంలో ఆలోచిస్తారని,అందుకే అవి విజయవంతం అవుతున్నాయన్నారు.దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు,కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో అభివృద్ధి పరుగులు

## కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్



**షాద్ నగర్,విశాలభారతి:** సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారని ,అభివృద్ధి కార్యక్రమాలతో పల్లెల రూపురేఖలు మారుతున్నాయని కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం షాద్ నగర్ నియోజకవర్గం కొత్తపేట, కోనాయిపల్లి, భైర్ ఖాన్ పల్లి గ్రామాలలో 1.55 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఎంపీపీ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి గొప్ప విజన్ వున్న నాయకుడని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఈట గణేష్, మండల పార్టీ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జగదీశ్వర్ గౌడ్, సర్పంచ్ లు కామ్లేకార్ నవీన్ కుమార్, కృష్ణయ్య, మల్లేష్, ఎంపీటీసీలు మల్లేష్ యాదవ్, రాజు,నాయకులు పర్వత్ రెడ్డి, పసుల నరేష్ యాదవ్, జగన్ రెడ్డి, కృష్ణ, దర్శన్, మహేందర్ రెడ్డి, వెంకటేష్, గణేష్ గౌడ్, కుంటి లక్ష్మయ్య, మామిడి యాదయ్య గౌడ్, మేదరి, ముదిరాజ్, యాదవ సంఘం సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ లక్ష్మి నారాయణ స్వామి ఆలయ నూతన చైర్మెన్,ధర్మకర్తల ప్రమాణస్వీకారం

**మేడ్చల్ విశాలభారతి:** రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. గురువారం గుండ్ల పోచంపల్లిలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయ కమిటి ప్రమాణస్వీకారం కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈఓ కృష్ణమాచారి ఆలయ నూతన చైర్మెన్ గా దానమ్మగారి కృష్ణారెడ్డి, ధర్మకర్తలు గా మధుసూదన్ రెడ్డి, ప్రదీప్ వర్మ, మధు ముదిరాజ్, డప్పు ప్రమీల లను ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నూతన చైర్మెన్, దర్మకర్తలకు మంత్రి మల్లారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం కేసీఆర్ కేవలం ప్రజా సేవకుడే కాదని, దైవ సేవకుడిగా సైతం సేవలందిస్తున్నారని కొనియాడారు. యాదాద్రి లక్ష్మీ నర్సింహస్వామి ఆలయాన్ని మహా దివ్యక్షేత్రంగా పునర్నిర్మించామని గుర్తుచేశారు. సీఎం కేసీఆర్ కృషితో రాష్ట్రంలోని దేవాలయాలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తూ వాటి అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. తిరుపతి తరహాలో యాదాద్రి ఆలయం అభివృద్ధి జరిగిందని ఇందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి ఎంతో గొప్పదన్నారు. గుండ్లపోచంపల్లిలో శ్రీ లక్ష్మి నారాయణ స్వామి ఆలయం 400 సంవత్సరాల చరిత్ర కలిగిన అక్కన మదన్న కాలం నాటి దేవాలయం అని ఈ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, గుండ్లపోచంపల్లి చైర్ పర్సన్ మద్దుల లక్ష్మీ, వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు అమరం జైపాల్ రెడ్డి, దొడ్ల మల్లికార్జున్, అమరం హేమంత్ రెడ్డి, భేరి బాలరాజు, చింత పెంటయ్య, కో అప్షన్ సభ్యుడు దేవేందర్, మున్సిపల్ కమిషనర్ రాములు, నాయకులు జనార్దన్ రెడ్డి, యాదగిరి గౌడ్, సత్తిరెడ్డి, డప్పు మహేష్, సురేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు...

**ఆలయ అభివృద్ధి నిరంతరం పాటు పడతా:- దామన్నగారి కృష్ణారెడ్డి**

గుండ్లపోచంపల్లిలో అక్కన్న మాదన్నల కాలం నాటి పూరతమైన,ఎంతో చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మి నారాయణ స్వామి దేవాలయ చైర్మెన్ భాధ్యతలు స్వీకరించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని దామన్నగారి కృష్ణారెడ్డి అన్నారు.ఎంతో పేరుప్రఖ్యాతలు ఉన్న ఆలయానికి సేవ చేసుకునే భాగ్యం దక్కడం ఆనందంగా ఉందన్నారు.ఆలయాన్ని మరింత అభివృద్ధి పరిచి భక్తులకు అన్ని వసతులు కల్పించేందుకు నిరంతరం పాటు పడతామని తెలిపారు.

# సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధిస్తున్నాం

- వార్డులలో పనులను త్వరితగతిన పూర్తి చేయాలి
- అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగా రెడ్డి



**పటాన్ చెరు(అమీన్ పూర్) విశాలభారతి:** సమిష్టి కృషితోనే అమీన్ పూర్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో తీసుకుని వెళ్తున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. అమీన్ పూర్ పురపాలక సంఘం కార్యాలయంలో చైర్మన్ పాండురంగా రెడ్డి అధ్యక్షతన శుక్రవారం మున్సిపల్ సాదారణ సమావేశం ఏర్పాటు చేశారు. వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు పాల్గొని ఎజెండాలో పొందుపరిచిన అంశములన్నింటిని తీర్మానించి ఆమోదించారు. వివిధ అభివృద్ధి పనులకు మున్సిపల్ సాధారణ నిధుల నుండి 10 కోట్ల 50 లక్షల రూపాయల ను మౌలిక సదుపాయాల నిర్వహణ, రోడ్లు, శానిటేషన్, మైంటెనెన్స్ ఆఫ్ వర్క్, హరిత హారం ప్రతిపాదనలతో పనులు చేపట్టెందుకు కౌన్సిల్ ఆమోదించడం జరిగింది. కౌన్సిల్ సభ్యులు వారి వార్డులలో ఉన్నటువంటి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి సంబంధించిన పనులను చైర్ పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ పాండురంగారెడ్డి కౌన్సిల్ సభ్యులు తెలిపిన పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అదికారులను ఆదేశించారు. అందరి సహకారంతో మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. సమిష్టి కృషితోనే సమస్యల పరిష్కారానికి సాధ్యపడుతుందని, కౌన్సిల్ సభ్యులు తమ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఏ. జ్యోతి రెడ్డి, డిప్యూటీ ఈఈ వెంకట రమణ, ఏఈ ప్రవీణ్, మున్సిపల్ ఆర్ఓ వెంకటరామయ్య, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరల పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ పద్మ జగన్ రెడ్డి



**మేడ్చల్ ,విశాలభారతి:** మేడ్చల్ మండల పరిధిలోని గౌడవేల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పద్మ జగన్ రెడ్డి మాట్లాడుతూ స్వరాష్ట్రంలో బతుకమ్మ పండుగకు ప్రాధాన్యత లభించిందన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో పరాయి పాలకులు తెలంగాణ సంస్కృతిలో భాగమైన బతుకమ్మ, బోనాల పండుగలను పట్టించు కోలేదన్నారు. సీఎం కేసీఆర్ బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించి, నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. పండుగ సందర్భంగా ప్రతి ఆడబిడ్డకు కొత్త బట్టలు అందించాలనే సంకల్పంతో బతుకమ్మ చీరల పంపిణీకి శ్రీకారం చుట్టారని అన్నారు. సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపిన సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. నియోజకవర్గంతో పాటు గ్రామల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తున్న మంత్రి మల్లారెడ్డిని ఎన్నికల్లో గెలిపించుకొని, సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలుపుతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, ఉప సర్పంచ్ పెంటమ్మ, వార్డు సభ్యులు పి సదనంద్ గౌడ్, జీవి జ్యోతి, ఎస్ శివకుమార్, గువ్వ ప్రభాకర్ ముదిరాజ్, కోఆప్షన్ సభ్యులు కురుమ గోపాల్, మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి , బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు కే శ్రీనివాస్ రాజు , ఎల్ రాజు గౌడ్ ,సింహాలు యాదవ్ , దాసరి గణేష్ యాదవ్, అప్పల శ్రీనివాస్ యాదవ్, అప్పల బాబు యాదవ్, గువ్వ నవీన్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
06
శనివారం, 07 అక్టోబర్ 2023
హైదరాబాద్





# ఫార్మా రంగంలో సాంకేతికతకు పెద్దపీట

**గీతంలో నిర్వహించిన ఫార్మా కాంక్లేవ్ లో స్పష్టం చేసిన వక్తలు**

**పటాన్ చెరు,విశాలభారతి:** ఫార్మాస్యూటికల్ రంగం ఇటీవలి సంవత్సరాలలో గణనీయమైన మార్పులను చవిచూసిందని, దాని భవిష్యత్తును రూపొందించడంలో నూతన సాంకేతికలు కీలక పాత్ర పోషించనున్నట్టు పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో కెరీర్ గైడెన్స్ సెంటర్ ఆధ్వర్యంలో 'ఫార్మా భవిష్యత్తు తక్షణ ఆవశ్యకత' అనే ఇతివృత్తంతో శుక్రవారం 'ఫార్మా కాంక్లేవ్2023'ని నిర్వహించారు.
ఫార్మా పరిశ్రమ నిపుణుల ఆలోచనలు తెలుసుకుని, పరిశ్రమవిద్యారంగం మధ్య అంతరాన్ని తగ్గించడం, మెరుగైన భవిష్యత్తుకు మార్గం సుగమం చేసే అత్యాధునిక పరిశోధనలో సహకరించుకోవడం లక్ష్యంగా దీనిని ఏర్పాటు చేశారు. పరిశ్రమ అధినేతలు, నిపుణులతో సహా విశిష్ట అతిథులు ఈ కార్యక్రమంలో పాల్గొని, ఆ రంగంపై లోతైన విశ్లేషణతో పాటు మెరుగైన భవిష్యత్తు కోసం పలు సూచనలు చేశారు. ఫార్మా పరిశ్రమ వృద్ధిలో సాంకేతికత పాత్రను గ్రాన్యూల్స్ ఇండియా ముఖ్య మానవవనరుల విభాగ అధికారి ఉమారావు నొక్కి చెప్పారు. ఫార్మా పరిశ్రమ ప్రపంచ మార్కెట్ ఆదాయం 2031 నాటికి సుమారు 1.2 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని, ఉద్యోగ అవకాశాలు రెండు శాతం, డేటా సెర్చ్ లో 21 శాతం, అమ్మకాలలో నాలుగు శాతం వృద్ధి ఉంటుందని ఆమె అంచనా వేశారు. ఫార్మా వృత్తిలో అభివృద్ధి చెందడానికి బృందాలతో కలిసి పనిచేయడం, నాయకత్వం వహించడం, సమస్యలకు పరిష్కారాలు చూపడం, సాంకేతిక విశ్లేణాత్మక ఆలోచన, బలమైన సంఖ్యా నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం అవసరమని సూచించారు. ఫార్మా పరిశ్రమలో అందుబాటులో ఉన్న ఉద్యోగావకాశాలతో పాటు ఆశాజనకమైన కెరీర్ అవకాశాల గురించి జెనారా ఫార్మా ఉపాధ్యక్షుడు (నాణ్యతఫిర్యాదులు) తిలక్ కుమార్ షా వివరించారు. ఫార్మా పరిశ్రమలో ఆవిష్కర్తల ఆవశ్యకత, ఉపాధి అవకాశాలకు తగ్గట్టుగా విద్యార్థులు ఎలా సమాయత్తం కావాలో నోవార్టిస్ ని రెగ్యులేటరీ డెరైక్టర్ డాక్టర్ సుబాస్ చంద్ర మహాపాత్ర తెలిపారు. పరిశోధనలపై ఫార్మా పరిశ్రమ మరింత దృష్టి సారించాలని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్ దాస్ విజ్ఞప్తి చేశారు. రక్షణ రంగం స్వయం సమృద్ధి దిశగా ఎదుగుతూ, ఎగుమతుల చేసే స్థాయికి చేరుకుందని, ఫార్మా పరిశ్రమకు కూడా ఆ రోజు రావాలని ఆయన ఆకాంక్షించారు. కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ నాతి వేణుకుమార్ మాట్లాడుతూ, ఫార్మా పరిశ్రమలోని నిపుణుల మధ్య విజ్ఞాన మార్పిడి ప్రాధాన్యాన్ని నొక్కిచెప్పారు. అరబిందో ఫార్మా, హెటిరో, జోడాస్ ఎక్స్పాయిమ్, ఫెర్రింగ్ ఫార్మాస్యూటికల్స్, శ్రీకృష్ణ, ఫార్మా, టెక్ మహీంద్రా, శిల్పా మెడికేర్తో సహా పలు కంపెనీల ఉన్నతాధికారులు ఈ కాంక్లేన్ లో పాల్గొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ సీఎఫ్వో డాక్టర్ రమాకాంత్ బాల్ స్వాగతోపన్యాసం చేయగా, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీఎస్ కుమార్ వందన సమర్పణ చేశారు.



# ప్రజలకు మెరుగైన వసతుల కల్పనే లక్ష్యం

- **రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్**
- **శ్రీనివాస్ నగర్ కాలనీలో యూజిడి పనులకు శంకుస్థాపన**

**పటాన్ చెరువిశాలభారతి :** రామచంద్రాపురం డివిజన్ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ అన్నారు. డివిషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ 7వ బ్లాక్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య వల్ల ఇబ్బందులు పడుతున్నట్టు కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. శుక్రవారం అధికారులతో కలిసి బస్తి దర్శన్ కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్ ప్రత్యేక చొరవతో జలమండలి విభాగం ద్వారా సుమారు 13 లక్షల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు మంజూరు చేయించి, యూజిడి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్ప మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ దశలవారీగా నెరవేరుస్తున్నామన్నారు. రామచంద్రపురం డివిజన్ సమస్య లేని విధంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ జనార్ధన్, అలీ బాబా, దారం శ్రీను, సీఎం మల్లేష్, బుల్లా అశోక్, యాసిన్, రెహ్మత్, హబీబ్, ఇబ్రహీం, సయీద్, బాబా, జలాల్, రషీద్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# చిట్కుల్ గ్రామంలో ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు

**హాజరైన కాట సుధా శ్రీనివాస్ గౌడ్**



**పటాన్ చెరువిశాలభారతి :** పటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్యర్వంలో గణేష్ నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ నిమజ్జన వేడుకల్లో పాల్గొని గణనాథునికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఐక్యతకు నిదర్శనమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాధవి నరేందర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, వీరేందర్ రెడ్డి, షేక్ అజ్జు, రఘు శంకర్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.




# ఇంద్రేశం అభివృద్ధికి జీవిఆర్ ఎంటర్ప్రైజెస్ చేయూత

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **రూ. 3 కోట్ల 46 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు**
- **సొంత నిధులతో ఐనోలు గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ**



**పటాన్ చెరువిశాలభారతి :** గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అందించే నిధులతో పాటు జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో వివిధ అభివృద్ధి పనులను చేపడుతున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామాలకు మహర్దశ చేకూరిందని అన్నారు. పటాన్ చెరు మండలం ఇంద్రేశం గ్రామ పరిధిలోని పిఎన్ఆర్ టౌన్షిప్ లో జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సంస్థ సహకారంతో ఒక కోటి 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆర్కే వన్ కాలనీలో రెండు కోట్ల 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం ఏర్పడక ముందు జరిగిన అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజలు గమనించాలని కోరారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.

**ఐనోలు గ్రామంలో ఘనంగా చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ..**

పటాన్ చెరు మండల పరిధిలోని ఐనోలు గ్రామ చౌరస్తాలో సొంత నిధులతో ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని గురువారం రాత్రి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లోఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, సర్పంచులు నరసింహ, పద్మా వెంకటేష్, ఎంపీటీసీ మానెమ్మ, ఉప సర్పంచ్ శివ గౌడ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, బండి శంకర్, శివారెడ్డి, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శంకర్ రెడ్డి, దుర్గారెడ్డి, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# అర్చన కాలనీ సమస్యలు పరిష్కరించాలి

**మంత్రి మల్లారెడ్డికి వినతిపత్రం**

**మేడ్చల్ ,విశాలభారతి:**మేడ్చల్ మున్సిపల్ 4వ వార్డ్ పరిధిలోని అర్చన కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని 4వ వార్డ్ కౌన్సిలర్ తుడుం గణేష్ ఆధ్వర్యంలో కాలనీవాసులు శుక్రవారం రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. కాలనీలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలని వినతిపత్రంలో కోరారు. మంత్రి మల్లారెడ్డి సానుకూలంగా స్పందించారని నిధులు మంజూరు చేయించి కాలనీ అభివృద్ధికి తోడ్పాటునందిస్తానని హామీ ఇచ్చినట్లు కౌన్సిలర్ తుడుం గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చన కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షులు బుచ్చి రాములు, కోశాధికారి మన్మధరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ హనుమాన్లు, అసోసియేషన్ సభ్యులు సత్యనారాయణ, కమలాకర్ రెడ్డి, బూర అశోక్, విష్ణువర్ధన్ రెడ్డి, మోహన్ గౌడ్, గంగయ్య, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.